
# స్నేహం విలువ

ఎస్. ఉషాపద్మిని

"ఏమండీ, ఏమండీ" కొంచెం గట్టిగానే పిలుస్తూ, లోపలకు వచ్చింది సౌమ్య. చేతిలోని కూరల బుట్ట డైనింగ్ టేబుల్‌పైన పెడ్తూ, మళ్లీ అరిచింది, "ఏమండీ పిలుస్తుంటే వినిపించుకోరేం?" అంటూ. వస్తున్నా అంటూ తాపీగా లోపలనుంచి వచ్చాడు రఘు.

"ఏంటీ అంత గట్టిగా అరుస్తున్నావు? ఏంటి విషయం? కొంపదీసి నామీద కోపం కానీ వచ్చిందా?" నవ్వుతూ అడిగాడు రఘు.

"కోపం రాదేంటీ? నేను ఇందాకట్నించీ పిలుస్తున్నా ఉలకరూ పలకరూ? అదే మీరు పిల్చినప్పుడు నేను రావడం కొంచెం ఆలస్యమైతే కోపగించుకుని ఆరోజంతా నాతో మాట్లాడ్డమే మానేస్తారు" విసుక్కుంది సౌమ్య.



"ఈ గొడవలో పడి అసలు సంగతి మర్చిపోయాను. నేను మొన్న ఇంట్లో లేనప్పుడు నాకోసం ఎవరైనా ఫోన్ చేశారా?" కొంచెం సీరియస్‌గా అడిగిందీసారి.

ఆ ప్రశ్నకు రఘు కొంచెం తడబడి "ఏమో నాకు గుర్తులేదు. అయినా పోలీసులా ఆ ఇంటరాగేషన్ ఏంటీ? నీ కంటికి నేనెలా కన్పిస్తున్నాను?" ముందే అరిచేస్తే సౌమ్య నోరు మూసుకుని లోపలకి వెళ్ళిపోతుందని ఆ అస్త్రం ప్రయోగించబోయాడు.

కానీ సౌమ్య గట్టిగా అంది.

"ఇంటరాగేషన్ కాకపోతే ఏంటీ? మీ చిన్నప్పటి సంగతులన్నీ చెబుతుంటారు కానీ నిన్నగాక మొన్న నాకు వచ్చిన ఫోన్ కాల్ గురించి మీకు గుర్తులేదంటే ఎలా నమ్ముతాను? ఎందుకండీ అబద్ధాలు? మా ఫ్రెండ్ ధీరజ్ నాకోసం ఫోన్ చెయ్యలేదూ? నిజం చెప్పండి. తనెంతో దూరం నుంచి వచ్చి నన్ను కలవాలని ఫోన్ చేశాడు. మీరు చెప్పకపోవడంతో నన్ను కలవకుండానే వెళ్ళిపోయా

డట పాపం. ఇందాక మార్కెట్లో రాధ కనిపించి చెప్పింది. 'నిన్ను మీట్ అవ్వాలని మరీమరీ అనుకున్నాడటే.ఈ ఊళ్లో వేరే పని కూడా ఏం లేదట. తన బిజీ షెడ్యూల్లో నిన్ను కలవాలనే కాస్త టైమ్ దొరగ్గానే ఇక్కడకు వచ్చాడట. మీ అమ్మగారు నీ ఫోన్ నంబరు, అడ్రసు కూడా ఇచ్చారట. కానీ, ఫోన్ చేసిన తర్వాత ఇంటికి వెళ్తే మంచిదని ముందు నీకు ఫోన్ చేశాడట. ఎవరోకానీ చాలా రూడ్‌గా మాట్లాడారు రాధా అని ముఖం ఇంత చేసుకుని చెప్పాడు. అసలీ విషయం నాకెలా తెల్సిందంటే నేనూ, మా అత్తమ్మ ఊర్నుంచి వస్తుంటే రైల్వేస్టేషన్‌లో కన్పించి చెప్పాడు. తనను చూస్తే ఎంత బాధేసిందో' అని చెప్పింది. అయినా నాకు ఫోన్ వస్తే కనీసం నాతో చెప్పను కూడా లేదు. ఏంటండీ మీరు. అసలు ధీరజ్‌తో ఏం అన్నారు? తనంత బాధపడుతూ వెళ్ళిపోయేలాగా?'' అడిగింది కోపంగా సౌమ్య.

''ఏం ఇందాకట్నించి ఊరుకుంటున్నాననా రెచ్చిపోతున్నావు? నీకో బాయ్‌ఫ్రెండూ, వాడిప్పుడు నిన్ను అర్జంటుగా కలవాలని నీ నెంబరు తెలుసుకుని ఫోన్ చేయడం, దానికోసం వాడి షెడ్యూల్ అంతా మార్చేసుకోవడం, వారెవ్వా స్టోరీ చాలా బాగుంది. అయినా మీ అమ్మకేనా సిగ్గుండొద్దూ. కూతురు కాపురం చెడిపోతుందేమోనని భయం లేకుండా ఫోన్ నంబర్, అడ్రస్ ఇచ్చి పంపించింది. అయినా నాకు తెలీక అడుగుతాను. అంత గొప్ప స్నేహమా మీది? నిన్ను కలవకుండా వెళ్ళినందుకు వాడు రాధతో అంత మెలికలు తిరిగిపోవడానికి? అంత ఇదిగా వుంటే వాడినే పెళ్ళిచేసుకుంటే బాగుండేదిగా?'' వెటకారంగా అన్నాడు రఘు.

మాటకు మాట సమాధానం చెప్పబోయి అంతలోనే రఘు మనస్తత్వం గుర్తొచ్చి మౌనంగా వుండిపోయింది. సౌమ్య. అతనికి సౌమ్య సంపాదన కావాలి. అందుకే ఉద్యోగం చేయిస్తాడు కానీ ఆఫీసులో మగవారితో మాట్లాడుతుందేమోనని అనుమానం. అనుక్షణం ఉన్నవీ లేనివీ అని సౌమ్యను టార్చర్ చేస్తూ ఉంటాడు. అందుకే వీలయినంత వరకూ ఆఫీసులో మగవారితో మాట్లాడకుండా జాగ్రత్తగా ఉంటుంది సౌమ్య. తనెంత మంచిదైనా, అవతలిపక్కవారూ మంచివారు అయినా, రఘు మనస్సు మంచిది కాదు. అతను పెట్టే హింసల గురించి ఎవరితోనైనా చెప్పి భారం దించుకుందామన్నా కడుపు చించుకుంటే కాళ్ళపైకి వస్తుంది. ఇంక తను వద్దన్నా, కావాలన్నా తమ బంధం తెగేది కాదు. విడాకులు తీసుకుని నలుగురిలో చులకన కాలేక మౌనంగా జీవితం నెట్టుకొస్తోంది సౌమ్య. అనుక్షణం అనుమానంతో వేధిస్తున్న రఘు కుసంస్కారాన్ని మనసులోనే అసహ్యించుకుని ఛీ అనుకుని మౌనంగా లోపలికి వెళ్ళిపోయింది సౌమ్య.

సౌమ్య అలా వెళ్ళిపోవడంతో రఘు మీసాలు తిప్పుకుని రెట్టించిన ఉత్సాహంతో తన పనిలో నిమగ్నమైపోయాడు.

ఇది జరిగిన మూడు నెలలకి ఒకరోజు సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి వచ్చిన రఘుకి స్పెషల్ టిఫిన్ పెట్టి చెప్పింది సౌమ్య. ''ఎవరో



## వజ్రాల వ్యాపారితో ఊర్మిళ

రంగీలాలో ప్రేక్షకులను ఒక ఊపు వూపిన ఊర్మిళాలో మునుపటి గ్లామర్ కనిపించడం లేదు. వయసు కొంచెం పెరిగిందని అంటున్న నిర్మాతలపైకి ఊర్మిళ ఒంటికాలిపై లేస్తూ వుంది. దీనికితోడు ఒక వజ్రాల వ్యాపారితో రాసుకుపూసుకు తిరుగుతోందని పత్రికలు బాక్సులు కట్టి రాస్తున్నాయి. అయితే అమ్మడు మాత్రం ఆ వ్యాపారి పేరు కూడా తనకు తెలియదని అంటోంది. గతంలో వర్మ విషయంలో కూడా ఆమె ఇలాగే అందని బాలీవుడ్‌లో చెవులు కొరుక్కుంటున్నారు!

రమ్యట. మీకోసం ఫోన్ చేసి కలవడానికి వీలవుతుందా అని అడిగింది. నేనూ చెప్పేశాను. ఆయనకు ఇలాంటి స్నేహాలు నచ్చవు. మీ ఆయనకు ఈ సంగతి తెలిస్తే ఎంత బాధపడ్తారో రఘుకి తెలుసు. అందుకే నువ్వు ఫోన్ చేసినా నీతో మాట్లాడరు. నిన్ను కలవడం అన్నది ఇంక అస్సలు జరగదు అని ఈపాటికే అర్థమై వుంటుంది అని. దానికి రమ్య అంది అయ్యో చాలారోజుల తర్వాత వీలయిందండి. ఒక పావుగంట మాట్లాడి వెళ్ళిపోతాను. తనతో చెప్పండి అని. నేను మాత్రం అంత ఇదిగా వుంటే నువ్వు రఘునే పెళ్లిచేసుకోవాల్సింది. నీ పప్పులు మా ఆయన దగ్గర ఉడకవు. మీదెంత గొప్ప స్నేహం అయినా పెళ్ళికి ముందే. పెళ్ళి అయ్యాక ఇక పాత స్నేహాలు కుదరవు సారీ అని ఫోన్ పెట్టేశానండి. చూశారా మీరెంత చెప్తే అంతే. నేను అస్సలు మీ మాట జవదాటను'' వ్యంగ్యంగా అంది సౌమ్య.



ఇదంతా విని సౌమ్య మీద అరవడం కూడా మర్చిపోయి రఘు బాధతో తల పట్టుకుని కూలబడిపోయాడు. ''ఎంతపని చేశావు సౌమ్యా? రమ్య నా బెస్ట్ ఫ్రెండ్. నేను చదువుకునే రోజుల్లో నాకు ఏక్సిడెంట్ అయిందని చెప్పానుగా. అప్పుడు తనెంత హెల్ప్ చేసిందో. నీ ఇష్టంవచ్చినట్టు జవాబు చెప్పేయటమేనా? నా ఆఫీసు ఫోన్ నంబరు ఇవ్వచ్చుగా. అయినా నువ్వంత అవమానించటానికి మా స్నేహం తేడా స్నేహం కాదు. ఇట్స్ వెరీ ప్యూర్ ఫ్రెండ్‌షిప్. ఇప్పుడెలాగ కలవడం? అసలు తను నా గురించి ఏమనుకుంటుందో?''

స్నేహితురాలిని కలవలేకపోతున్నందుకు అంత డల్‌గా అయిపోయిన రఘుని చూస్తున్న సౌమ్య ఇంక అతన్ని బాధపెట్టడం ఇష్టంలేక అసలు సంగతి చెప్పింది.

''నేనేం మీ అంత సంస్కారం లేనిదాన్ని కాదు. అందుకే రమ్యను రేపు మన ఇంటికి భోజనానికి పిలిచాను. ఇందాక ఏమన్నారూ? మాది చాలా గొప్ప స్నేహం అనేనా? మీ ఒక్కరి స్నేహమే కాదండీ. అస్సలు స్నేహం అన్నది ఎప్పుడూ గొప్పదే. ధీరజ్ ఫోన్ చేస్తే తనను హర్ట్ చేసి నన్ను హర్ట్‌చేసి చాలా చీప్‌గా ప్రవర్తించారు. ఏం మీ స్నేహం లాంటిదే మా స్నేహం అని మీకు అప్పుడు అన్పించలేదా? తననే పెళ్లి చేసుకోవాలిసింది అని కూడా అన్నారే? మరి మీరు అదే పని ఎందుకు చేయలేదు?

మిమ్మల్ని దెప్పి నా శాడిజం తృప్తిపరచుకోవడానికి ఇదంతా అనడం లేదు. ఎప్పుడూ స్నేహం ఈజ్ డిఫరెంట్ ఫ్రమ్ ప్రేమ. స్నేహం ప్రేమగా మారచ్చు. కానీ మారకుండా ఉండే స్నేహాలే ఎక్కువ. ఎందుకంటే స్నేహం ప్రేమగా మారితే ఆ ప్రేమ పెళ్ళిగా మారిపోతే జీవితం నార్మల్‌గా అయిపోయి అంతకుముందు ఎంతో గొప్ప స్నేహితులుగా వుండే వాళ్లు భార్యాభర్తలుగా మారాక శత్రువుల్లా మారిపోవచ్చును. అందుకే ఎక్కువమంది స్నేహం స్నేహంగానే మెయిన్‌టెయిన్ చేస్తారు. నా విషయంలో ఫోన్ చేసినది ధీరజ్ అంటే స్నేహితుడు కనుక మీరు అనుమానించారు. అదే రాధ ఫోన్ చేస్తే అనుమానిస్తారా? కానీ ట్రూ ఫ్రెండ్‌షిప్‌కి ఆడా, మగా అని తేడా వుండదు. మీకు రమ్య ఎంతో సహాయం చేసిందన్నారు. ఏం అప్పుడు మీతో చదువుకునే అబ్బాయిలు లేరనా?

మనకు తల్లి, తండ్రి, అక్క ఇలాంటి బంధుత్వాలన్నీ ఆ దేవుడే సృష్టిస్తాడు కానీ ఒక స్నేహితుడిని ఎంచుకోవడం మాత్రం కేవలం మన మీదే ఆధారపడి వుంటుంది. ఒక మంచి స్నేహితుడు దొరకడం ఎంతో కష్టమైన విషయం. స్నేహం మనసుకి సంబంధించినది కానీ మనిషికీ - ముఖ్యంగా జెండర్‌కీ సంబంధించినది కాదు.

మీరే కాదు చాలామంది మగవారు తమకు ఆడ స్నేహితులున్నా తమ భార్యకుండే మగ స్నేహితులను మాత్రం అనుమానించి, భార్య జీవితాన్నే కాదు తన జీవితాన్నీ నరకం చేసుకుంటున్నారు. ఓ.కె. మీరన్నట్లు కొంతమంది స్నేహం ముసుగులో లైఫ్ పార్ట్‌నర్స్‌ని మోసం చేస్తుండవచ్చు కానీ మీతో ఇన్నాళ్ళ నుంచి కలిసి బ్రతుకుతున్న నా కారెక్టర్ తెలిసీ మీరలా అనుమానించడటం నాకెంతో బాధ కల్గిస్తోంది.

ఇదంతా చెప్తున్నది మీకు తెలియదని కాదు. ఇప్పటికే ప్రపంచంలో అన్ని రిలేషన్స్ పొల్యూట్ అయిపోయాయి. పొల్యూట్ కానిది ఫ్రెండ్‌షిప్ ఒక్కటే. అందుకే స్నేహం విలువ తెలుసుకుని మసలండి'' అంది సౌమ్య బాధగా.

''సారీ సౌమ్యా, ఇంత చదువుకునీ ఇంతమంది ఫ్రెండ్సుండీ కూడా ధీరజ్ విషయంలో ఎంతో పూలిష్‌గా బిహేవ్ చేశాను. స్నేహితుడ్ని కలవకపోతే ఎంత బాధగా వుంటుందో కొన్ని క్షణాలు ఊహించుకుంటేనే నాకు తెల్సింది. ఐయామ్ ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ'' సౌమ్య చేతులు పట్టుకుని అన్నాడు రఘు.

రఘులో ఇంత త్వరగా మార్పు వస్తుందని ఊహించని సౌమ్య అతనిలో ఈ మార్పు చూశాక ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయింది. ★

## సమితా కొత్త హొయలు

అందం, నటన రెండూ సమితా బంగార్గిలో పెనవేసుకుపోయాయి. మోడలింగ్ నుంచి యాడ్స్ వరకూ వచ్చి, సీరియల్స్ నుంచి సినిమాల వరకూ ఎగబాకింది. 'యే క్యా హోరహాహై'లో నటించినా పెద్ద గుర్తింపు రాలేదు. షాదీ కా లడ్డలో మందిరాబేడీతో నటించి వెలుగులోకి వచ్చింది. ఇప్పుడు బ్రిటిష్ కంపెనీ నిర్మిస్తున్న సినిమాలో అవకాశమొచ్చింది. చాలా 'ఫ్రీ'గా నటించే సమితాకు మంచి భవిష్యత్తే వుంది.